

బాల్య వివాహాలను నివారించాలి

ప్రజాశక్తి -నెల్లూరు జిల్లాలో భరోసా కల్పించి, బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పద్మావతి పేర్కొన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఆమె నగరానికి వచ్చారు. ఈసందర్భంగా ఆమె మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలోమాట్లాడారు. 18ఏళ్లలోపు బాల బాలికల హక్కుల పరిరక్షణ కోసం కమిషన్ పనిచేస్తున్న దన్నారు. ఇందుకోసం వివిధ శాఖల్లో బాలల కోసం అమలవుతున్న పథకాలను సమీక్షిస్తామన్నారు. తొలుత పద్మావతిని మహిళా ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా పెంచలయ్య, డిఇఒ గంగా భవాని, కార్మిక శాఖ డి సి వెంకటేశ్వర్లు, ఆర్ ఐ ఒ ప్రసాద్, ఐ సి డి ఎస్ పిడి హేనా సుజన, ఐ టి డి ఎ పీఓ రాణి, ఎస్ ఎస్ ఎ ఎపిఓ ఉషారాణి , ఎస్సీ కార్పొరేషన్ ఈడి కె రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

మాట్లాడుతున్న పద్మావతి

మళ్లీ మనదే అధికారం..!

◆నేతలు, కార్యకర్తలు కలిసి పనిచేయండి
◆అంతా బాగుందంటూ ప్రసంగాలు..
◆పార్టీ పరిస్థితిపై గుసగుసలు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

వైసిపి పరిస్థితి బాగుంది.. అందరూ సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారు.. మళ్లీ మనదే అధికారం..కలిసి పనిచేయండని నాయకులు, ప్రజల్లో పార్టీ బలంగా ఉందని కార్యకర్తల ప్రసంగాల మధ్య వైసిపి తొలి రోజుల సమావేశాలు షరా మామూలుగానే సాగాయి. ఆపార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నియోజవర్గ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సమన్వయకర్త విజయసాయిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలి రోజు కోవూరు, నెల్లూరు రూరల్, కందుకూరు, ఆత్మకూరు నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో ఒక్కో నియోజకవర్గంలో ఒకటన్నర గంట సమావేశాలు నిర్వహించారు. 2019లో ఆపార్టీ అధికారంలోకి వచ్చాక తొలిసారి కార్యకర్తలతో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని, నేతలు కోరారు. అన్ని నియోకవర్గాల్లోని నేతలు, కార్యకర్తలు సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలు, పార్టీ పరిస్థితి ప్రస్తుత ఎంఎల్ఎ పనితీరు, విజయానికి ఏం చేయాలనే విషయాలను మాట్లాడకుండా అంతా బాగుందని, మళ్లీ విజయం మనదేనంటూ నేతలు కార్యకర్తలు మాట్లాడారు. బయటకు మాట్లాడినా గ్రామీణ స్థాయిలో పార్టీపై ఉన్న వ్యతిరేకత, రోడ్ల దుస్థితి.. విద్యుత్ ఛార్జీల పెంపు, ధరలు, వంటి విషయాలపై నేతలు, కార్యకర్తలు ప్రైవేట ప్రంగాల్లో గుసగుసలాడుకున్నట్లు తెలిసింది. వేదికపై పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడే ధైర్యం చేయని నేతలు , మౌనంగా వెనుతిరిగినట్లు తెలుస్తోంది. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో మూడు నియోజవర్గాల్లో పార్టీ పరిస్థితి ఇబ్బందిగా ఉందని, పార్టీనేతలకు తెలుసు. గురువారం జరిగిన సమావేశంలో అలాంటి ప్రస్తావన రాకపోయినా నేడు జరిగే నాలుగు నియోకవర్గాల్లో కొందరు నేతలు నోరు విప్పే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నెల్లూరు సిటీ, ఉదయగిరి, కావలి, సర్వేపల్లి నియోజకవర్గాల సమీక్షా సమావేశాలు జరుగనున్నాయి. నెల్లూరు సిటీ, ఉదయగిరి, కావలి నియోజవర్గాల్లో పార్టీలో నెలకొన్న విభేదాలను కొందరు నేతలు విజయ సాయిరెడ్డి దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వందల మంది కార్యకర్తల సమక్షంలో పార్టీలోని విభేదాలు మాట్లాడితే బాగుండని, ప్రయివేటుగా కలిసి చెప్పాలని కొందరు నేతలు సూచించినట్లు తెలుస్తోంది. నెల్లూరు ఎంపిగా పోటీ చేయనున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్ని నియోకవర్గ నేతలను కలుపుకొని వెళ్లాలని ప్రయత్నాలు చేస్తున్నారు. పదే పదే మాట్లాడుతున్నా అదిగో, ఇదిగో అంటూ తీర్చం చుకుం టున్నారు. సమన్వయకర్తగా విజయసాయిరెడ్డి కార్యకర్తల అభిప్రాయాలు తెలు సుకొని అధినేత జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంది. అంతా షరా మామూలు గానే వైసిపి సమావేశాలు సాగుతున్నాయి. నేడు జరిగే సమావేశాలు కీలకం కావడంతో ఏం జరుగు తుందోననే ఆసక్తిగా అందరు ఎదురుచూస్తున్నారు. గురు వారం జరిగిన సమావేశంలో పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి , ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, గురుమూర్తి, మేయర్ స్రవంతి, మెట్టుకూరు ధనంజయరెడ్డి, మహీధర్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోవూరు సమీక్షా సమావేశంలో వైసిపి నేతలు

నేడు సిపిఎం బహిరంగసభ

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం నిర్వహించిన పాదయాత్ర ముగింపు సందర్భంగా నేడు బహిరంగ సభ నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక నర్తకి సెంటర్‌లో జరిగే సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి పాల్గొననున్నారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కోరారు.

మాట్లాడుతున్న అధికారులు

విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం

నెల్లూరు : వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే ప్రత్యేక విద్యుత్ అదాలత్ లక్ష్యమని సి.జి.ఆర్.ఎఫ్. చైర్ పర్సన్ ఇ. శ్రీనివాస ఆంజనేయ మూర్తి పేర్కొన్నారు. గురువారం విద్యుత్ భవన్‌లో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిం చారు. ఈ విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు కె. రామ మోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్.ఎల్. అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మ పలువురు సభ్యులు పాల్గొ న్నారు. వారు డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధు, కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్స్ లక్ష్మీ బాయ్, విజయ్,లక్ష్మీనారాయణ, సుధాకర్, చిన్నయ్య, దామోదర్, విజయ, సుకు మార్, ప్రసాద్,గోపి,నస్రుల్ల, ప్రణీత అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ నాగమణి,శ్రీలత ఉన్నారు.

క్రీడలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లూరు : త్వరలో జరగనున్న జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని ఆడేందుకు మండలంలోని మొగుల్లూరు కేజీబీవీ బాలికల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రత్యేక అధికారులు గురువారం తెలిపారు. ఇటీవల కందుకూరు టిఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన కేజీ బీవీ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీల్లో అండర్ -17 విభాగంలో ఎం భవ్య శ్రీ, వైశాలి, అనిత, నాగాంజలి అండర్ 14 ఈ భాగములు ఆర్ నాగశ్రీ, వాసవి, సరిత, హిమాంజలి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు

జనసేనకు వినోద్ రాజీనామా..!

నేడు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కేతంరెడ్డి వినోద్‌రెడ్డి జనసేన పార్టీకి రాజీనామా చేశారు. 2019 నుంచి జనసేనలో కొనసాగుతోన్న ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో తనకు అవమానాలు జరిగాయని, విధానాలు నచ్చక పార్టీ నుంచి వీడానని ఒక ప్రకటనలో తెలిపారు. నేడు వైసిపి తీర్థం పుచ్చుకోనున్నారు. విజయ సాయిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతారని తెలుస్తోంది. 2003లో విద్యార్థి నేతగా జాతీయ కాంగ్రెస్ పార్టీతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల స్థాయి వరకు ఎదిగేలా అనేక అవకాశాలు కల్పించింది. రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన పరిస్థితుల తర్వాత జనసేన పార్టీలో చేరారు. నెల్లూరు సిటీలో 2019లో ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేశారు..అప్పటి నుంచి పవన్ వెంటే నడుస్తున్నారు. ఇటీవల పవన్న ప్రజాబాట పేరుతో 316 రోజులు పాదయాత్ర నిర్వహించారు. ఇటీవల ఆపార్టీలో మనస్తాపం తీర్చితో విభేదాలు కొన సాగుతున్నాయి. 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల మధ్య రాజకీయ పొత్తు కుదరడం, నెల్లూరు నగరం నుంచి పి. నారాయణ పోటీ చేస్తున్నందున పార్టీ నేతలు తెల్చిచెప్పారు. నెల్లూరు నగర టికెట్ లేకపోవడం, పార్టీలో సహకారంతోపాటు విభేదాలు తారా స్థాయికి చేరడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నేడు వైసిపిలో చేరుతారని సమాచారం. స్థానిక విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో విజయసాయిరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థపుచ్చుకుంటారని తెలుస్తోంది. అనిల్, వినోద్‌లు తీవ్రమైన విభేదాలున్న నేపథ్యంలో ఆయన రాక ఇద్దరి మధ్య ఎలాంటి సహకారం ఉంటుందో చూడాలి.

కేతంరెడ్డి వినోద్ (ఫైల్)

విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

నెల్లూరు : ప్రజలపై పెంచిన విద్యుత్ ఛార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని 48వ డివిజన్ కుక్కల గుంట, మహాలక్ష్మి గుడి ప్రాంతాల్లో వామపక్ష నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ మాట్లాడారు. సిపిఐ ఎంఎల్ నాయకులు యానాదయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సునీల్, సిపిఐ నగర నాయకులు వాహనాల మధు, అజీజ్ అహ్మద్, గోపాల్, గౌస్, జలీల్, ముత్యాలు, రియాజ్, జమీర్, అబ్ద పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపెను నిరసిస్తూ నగరంలోని గాంధీ పార్క్, సండే మార్కెట్, ట్రంక్ రోడ్డు మీదుగా ఏ సి సెంటర్ వరకు సిపిఐ ఎంఎల్ ,సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడారు. సిపిఐ ఎంఎల్ నాయకులు పి. యానాదయ్య సిపిఐ నగర సహా య కార్యదర్శి సిరాజ్, వుల్ హక్ ,ఎ ఐ ఎఫ్.టి యు నాయకులు పి శరవణన్, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి. కొండమ్మ, సండే మార్కెట్ నాయకులు హఫీజ్, సంధిల్ కుమార్ ఉన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షాల నాయకులు

ప్రభుత్వ భవన నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను మరింత వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి, కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి వర్చువల్‌గా సమావేశమై రీసర్వే, జాతీయ రహదారులు, మార్కెట్ గోడౌన్ లకు భూ సేకరణ, వ్యవసాయ శాఖకు సంబంధించి పిఎం కిసాన్ పోర్టల్లో లబ్ధిదారుల లోన్ లింకేజీ పెండింగ్, ఈ క్రాప్ బుకింగ్, సిసి యర్ సి కార్డ్స్ జారీ, కౌలు రైతులకు లోన్ మంజూరు, డెయిరీ డెవలప్మెంట్, జగనన్నకు చెబుదాం తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి ఇన్చార్జి కలెక్టర్ కూర్మనాథ్ హాజరయ్యారు. జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, డ్వామా పిడి వెంకట్రావు, పశు సంవర్ధక శాఖ జెడి కోటేశ్వరరావు, డిపిఓ సుస్మిత, జిల్లా సహకార శాఖాధికారి సుధాభారతి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్ కుమార్ ఉన్నారు.

'నారాయణ'లో ఆర్థ్రైటీస్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు : ప్రపంచ ఆర్థ్రైటిస్ దినోత్సవం సందర్భంగా నారాయణ హాస్పిటల్ ఆర్థోపెడిక్స్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.నారాయణ హాస్పిటల్ ఆర్థోపెడిక్స్ వైద్యులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ అర్షద్ మాట్లాడుతూ ఆర్థ్రైటిస్ అంటే కీళ్ళ వాటి కణజాలానికి సంబంధించిన సమస్య అన్నారు. ఇందులో చాలా రకాల వ్యాధులు ఉన్నాయన్నారు. ఆస్టియో ఆర్థ్రైటిస్, రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, స్పాండైలో ఆర్థ్రైటిస్, గౌట్, పిల్లల్లో వచ్చే ఆర్థ్రైటిస్ ఇలా రకరకాల ఆర్థ్రైటిస్లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం జీవనశైలి మార్పులతో ఈ ఆర్థ్రైటిస్ వ్యాధి అన్ని వయసుల వారిని తీవ్రంగా వేధిస్తుందన్నారు. నారాయణ హాస్పిటల్ ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ బిజురవీంద్రన్ మాట్లాడుతూ ఆర్థ్రైటిసిని సరైన సమయంలో గుర్తించి తొలిదశలో చికిత్స అందిం చకపోతే ముఖ్యమైన కీళ్ల దెబ్బతినే అవకాశం ఉందన్నారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆర్థ్రైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని 12-10-2023 నుంచి 12-11-2023 వరకురాయితీలతో కూడిన చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 7331170063/ 9177004528 నెంబర్లకు సంప్రదిం చాలని కోరారు. నారాయణ హాస్పిటల్ అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రజ, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్లు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ హరికష్ణారెడ్డి, హాస్పిటల్ ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి ఉన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా సంఘీభావం

ప్రజాశక్తి -నెల్లూరు : నారా చంద్ర బాబు నాయుడుకు మద్దతుగా గురువారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజన్, శోధన్ నగర్‌లో ఆ పార్టీ నేతలు సంఘీభావ సదస్సు నిర్వహించారు. రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయ రామిరెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. నాయకుంలు మాట్లాడుతూ ప్రజా సమ స్యల పరి ష్కారం కోసం గడిచిన 9 ఏళ్లుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నా. పార్టీలకు అతీతంగా ప్రజలు తనను ఎంత గానో ఆదరించారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రు. 1500 లు నేరుగా మీ ఇంటికే చేరుతాయన్నారు. క్లస్టర్ ఇంఛార్జ్ అల్లాబక్షు, ఒంటేరు శ్రీనివాస రావు, అనిల్ కుమార్, రియాజ్, బషీర్, వేలూరు కేశవ చౌదరి, మదార్, గౌస్ మొహిద్దీన్, కరీముల్లా, మైను, దుర్గా ప్రసాద్, షేక్ కరీముల్లా, కంసాని మల్లికార్జున రెడ్డి, తిరుమల కోటేశ్వర రావు, కొండేటి శ్రీని వాసులు రెడ్డి, సలీం, జీలు, అహ్మద్, వినయ్ ఉన్నారు.

'బాబు'తో నేను..!

కందుకూరు : నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో కందుకూరు పట్టణంలోని 3వ వార్డ్ ఉప్పు చెరువు ఏరియాలో 'బాబుతో నేను' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు, స్కిల్ డెవలప్మెంట్ కేసులో వాస్తవాలు, జగన్ కుట్రల గురించి కరపత్రాల ద్వారా వివరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాట్లాడారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా, ఆయన అరెస్టు చేసి జైల్లో పెట్టారని, అదంతా జగన్ రాజకీయ కక్షలో భాగమని నేతలు పేర్కొన్నారు. వార్డు అధ్యక్షుడు పువ్వాడి కోటయ్య, వేముల ప్రసాద్ చుండూరు శ్రీను, షేక్ కరిముల్లా, కంసాని మయూరి, యర్రా ముసలయ్య, ఇత్తడి సురేష్ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, గోచిపాతల మోషే, చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ రూబీ, షేక్ ఫిరోజ్, సయ్యద్ జియావుద్దీన్, షేక్ గౌస్ బాషా, మచ్చ మనోహర్, గుమ్మ శివ, అత్తంటి శివకష్ణ ఉన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

స్థానిక డివిజన్లో రోడ్డు ప్రక్కన పెద్ద మొత్తంలో వ్యర్థాలు వేస్తున్నట్లు గుర్తించామని అలాంటి చర్యలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. స్థానిక అన్నమయ్య కోడల నుండి గొలగమూడి మార్గంలోని విపిఆర్ కళ్యాణ మండపం వరకు గురువారం అధికారులతో కలిసి పారిశుధ్య నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ సానిటరీ సూపర్వైజర్స్ సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.ఫోటో: రోడ్డు ప్రక్కన వ్యర్థ పదార్థాలను పరిశీలిస్తున్న కమిషనర్ వికాస్ మర్మత్

ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం : సిపిఎం

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న పార్టీ ఎద్దైన ఉందుంటే అది సిపిఎం ఒక్కటేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్ రావు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ సిపిఎం చేపట్టిన పాదయాత్ర గురువారం తోటపల్లి గూడూరు మండలంలో కొనసాగింది. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మారూబోయిన రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోహన్ రావ్ మాట్లాడారు. అయన మాట్లా డుతూ ప్రజల తరుపున రాజీ లేని పోరాటం చేస్తున్న పార్టీగా సిపిఎంకు గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండల సముద్ర తీర ప్రాంతాల్లో ఏర్పా టు చేసిన ఫ్యాక్టరీల నుంచి వేలువడే కాలుష్యంతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్నారు. పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కాలుష్యాన్ని నియం త్రించాలని, లేకపోతే ఉద్యమం చేపడతామని అయన హెచ్చరించారు. తీరంలోని సెంబ్కార్ప్ పరిశ్రమలో 75 శాతం స్థానికులకు ఉద్యోగాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలి రేట్లు రూ. 600 రూపాయలు ఇవ్వాలన్నారు. రాజా మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో జరుగు తున్న పాద యాత్రలు జయప్రదం చేయాలని కోరారు. పాదయా త్ర మల్లికార్జున పురం నుంచి ప్రారంభమై తోటపల్లి గూడూరు, ఇస్కపాలెం, పాపిరెడ్డిపాలెం, పేడూరు గ్రా మాల మీదుగా నరకూరు సెంటర్‌కు చేరింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగులు శ్రీనివాసులు, నాయకులు ఆలూరి తిరుపాలు, టీవీవి ప్రసాద్, కే పెంచల నర సయ్య, గడ్డం అంకయ్య, బండి శౌరి, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, నరేంద్ర, అశ్విన్, ఆటో యూనియన్ అధ్యక్షులు పరశురామయ్య, మండల నాయకులు కాల్తీరెడ్డి, రవణమ్మ, పచ్చ మధు ఉన్నారు.

పాదయాత్రలో సిపిఎం నాయకులు

జాతీయ లైవ్ స్టాక్ మిషన్‌తో

పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు

గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా పాడి రైతుల ఆర్థిక పురోగతి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకాన్ని రైతులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టౌన్ హాలులో పశు సంవర్ధకశాఖ ఆధ్వ ర్యంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా పాడి రైతులకు అందించే సబ్సిడీ రుణాలపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి మాట్లాడు తూ పాడి రైతులకు క్షేత్రస్థాయిలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పై అవగాహన కల్పించి, సబ్సిడీ రుణా లను విరివిగా మంజూరు చేసేందుకు అధికారులు తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ స్కీం ద్వారా 10 లక్షల నుంచి కోటి రూపాయల వరకు వివిధ పాడి యూనిట్ల స్థాపనకు గరిష్టంగా 50 లక్షల వరకు రాయితీపై రుణాలను అందించను న్నట్లు చెప్పారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జాతీయ లైవ్ స్టాక్ మిషన్ రుణాలను పొందడం, గొర్రెలు, మేకల పెంపకం, వ్యాధుల నివారణ, సాంకేతిక యాజమాన్య పద్ధతులపై డాక్టర్ మాలకొండయ్య, డా బాల కోటేశ్వరరావు రైతులకు క్లుప్తంగా వివరించారు. పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ కోటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఎల్డిఎం ప్రదీప్ కుమార్, ఐఎస్డిపి ఎడి మాధవీలత, డిడిలు సోమయ్య, రమేష్, చంద్రశేఖర్, నాగమణి, పశువైద్యాధికారులు, పాడి రైతులు పాల్గొన్నారు.

'విజేత' విద్యార్థుల ప్రతిభ

పొదలకూరు : పట్టణంలోని రామమందిరం వీధిలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో హైస్కూల్ విద్యార్థులకు గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆరు టీమ్స్ ఈ క్విజ్ పోటీలో పాల్గొన్నాయి. విజేతలకు విజయలక్ష్మి సి.వి.ఆర్ షీల్డ్స్, సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాల యాజమాన్యం కామాక్షి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం ప్రదర్శన

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని పరకంతపాడులో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కార్యకర్తల పౌష్టికాహార పదార్థాల వేదిక అందరిని ఆకట్టుకుంది. రాగి పిండితో చేసిన అడ్డూలను ,రాగి రొట్టెలు, సజ్జలతో తయారుచేసిన బూరెలు ,ఆకుకూరలు తయారుచేసిన పదార్థాలు ఖరీదు తక్కువ బలవర్ధకమైన ఆహార పదార్థాలుగా అభివర్ణించారు.

నిరుపయోగంగా చెత్త సంపద తయారీ కేంద్రాలు

పట్టించుకోని పంచాయతీ అధికారులు

నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలం కేంద్రమైన వలేటివారి పాలెంలోని చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా ఉంది. అది మందుబాబులకు అడ్డాగా మారింది. మందు బాబులు ప్రతిరోజూ మద్యం సేవించి ఖాళీ సీసాలను చెత్తసంపద కేంద్రంలోనే పడేస్తున్నారు. సంబంధిత పంచా యతీ అధికారులు పట్టిం చుకోవడం లేదు. చెత్త నుంచి సంపద సష్టించి ఆ సంపద నుంచి వచ్చే ఆదాయం ద్వారా పంచా యతీలను అభివద్ధి పథకంలో నడిపిం చాలన్న సదుద్దేశ్యంతో గత ప్రభుత్వం ప్రతి పంచా యతీలో చెత్త సంపద కేంద్రాలను నిర్మించింది. అందులో భాగంగా వలేటివారి పాలెంలో సుమారు రూ 12 లక్షల పైగానే వెచ్చించి డంపింగ్ యార్డ్‌ను నిర్మించింది. వీటి ద్వారా తడి, పొడి చెత్తలను వేరు చేసేందుకు గ్రామంలోని ప్రతి ఇంటికీ చెత్త బుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసింది. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి చెత్త సంపద కేంద్రానికి తరలించేందుకు చెత్త రిక్షాలను సైతం పంపిణీ చేసి 4 గురు అంబాసిడర్లను నియమించింది. ఆ నలుగురు అంబాసిడర్లకు నెలకు రూ 6 వేలు చొప్పున ప్రతి నెలా రూ 24 వేలు జీతాల రూపంలో పంచాయతీల నుంచి చెల్లిస్తోంది. ప్రభుత్వ నిధులు దుర్వి నియోగం అవుతున్నాయేగాని ప్రభుత్వ లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. చెత్త సంపద కేంద్రాలలో చెత్త లేదు.. సంపద లేదు.. ఆదాయం అంతకన్నా లేదు. అయినప్పటికీ సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ప్రజల నుంచి సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి బహిరంగ ప్రదేశాలలో ముందుబాబులు మద్యం సేవించకుండా చర్యలు చేపట్టాలని, చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చి వచ్చే ఆదాయంతో పంచాయితీలను అభివద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మద్య,ఇతర ప్లాస్టిక్ డబ్బాలు పడేసిన దృశ్యం

ఎంపి, ఎంఎల్‌ఎను కలిసిన చెన్నుప్రసాద్

ప్రజాశక్తి - లింగసముద్రం : నెల్లూరులో జరిగిన వైసిపి సమీక్ష సమావేశానికి గురువారం మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు .ఈ సమావేశంలో పెద్దపవని వైసిపి నాయకులు డాక్టర్ చెన్ను ప్రసాద్ పాల్గొన్నారు. ఆయన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభా కర్‌రెడ్డి, ఎంఎల్ఎ మానుగుంట మహీ ధర్‌రెడ్డిని కలిశారు. అనంతరం వారితో పాటు వైసిపి సమావేశంలో పాల్గొన్నారు.

ఎంపి ఆదాల, ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డితో డాక్టర్ చెన్ను ప్రసాద్

జెడ్‌పి నిధులు మంజూరు చేయండి

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలానికి జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయాలని, లింగసముద్రం మండలం అభివృద్ధికి సహకరించాలని ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మను జడ్‌పిటిసి డాక్టర్ చెన్ను నళినిపద్మ కోరారు. గురువారం ఒంగోలులో జరిగిన ప్రకాశం జిల్లా జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొన్న జడ్‌పిటిసి నళినిపద్మ మండలంలో ఉన్న సమస్యల గురించి వెంకాయమ్మతో ప్రత్యేకంగా చర్చించారు. మండలంలో ఉన్న ఉన్నత పాఠశాలలో పనులు కోరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లా పరిషత్ నిధులు ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ ఆమెకు వినతిపత్రం అందజేశారు.

జెడ్‌పి ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేస్తున్న జడ్‌పిటిసి నళినిపద్మ

పలుచోట్ల 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి - లింగసముద్రం : తిమ్మారెడ్డిపాలెం గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డిపాలెం, గంగపాలెం పంచాయితీలోని 408 మంది వివిధ రకాలైన వ్యాధులతో వచ్చిన వారికి నలుగురు వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహిం చారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.వీరిలో 14 మందిని వివిధ కారణ ములతో పై హాస్పిటల్‌కు వెళ్ళాలని చవైద్యులు సూచించారు. డాక్టర్ రమేష్, డాక్టర్ అనూరాధ, డాక్టర్ వర్షిత,డాక్టర్ వెంకటేష్ వైద్య పరీక్షలు చేశారు. ఎంపిడిఒ శేషుబాబు, సిహెచ్ఒ శ్రీనివాసులు, ఎంపిటిసి దగ్గు వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డిపాలెం సర్పంచ్ పద్మావతి, గంగపాలెం సర్పంచ్ పేలపల్లి మహేష్,పంచాయితీ కార్యదర్శి గౌస్ వైద్య సిబ్బంది ఉన్నారు.


తిమ్మారెడ్డిపాలెంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తోటపల్లిగూడూరు : జగనన్న ఆరోగ్య సురక్ష వినూత్న కార్యక్రమం అని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఖాదర్ వల్లి సూచించారు. ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి అధ్యక్షతన తోటపల్లి గూడూరు మండలం. చిన్నచెరుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్పంచ్ ఉ య్యాల భాస్కర్, ఎంఇఒ -2 జయరామ నాయుడు, వైసీపీ నాయకులు, ఆరోగ్య సురక్ష స ర్వే వైద్య సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

'ప్రకాశం' ఎన్‌సిసి విద్యార్థుల ప్రగతి భేష్..!

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి నిర్వహణలో మరో మైలురాయిని అధిగమించిందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు. గత రెండేళ్లలో కాలేజీ ఎన్‌సిసి క్యాడేట్లు సాధించిన ప్రగతి నిరూపమానమని ఆయన ప్రశంసించారు. జాతీయ,ప్రాంతీయ, జిల్లాస్థాయిలో తమ కాడెట్లు ఉత్తమ శ్రేణిలో నిలవడం కాలేజీ ప్రతిష్టను పెంపొందింప చేసిందని రామయ్య హర్షం వ్యక్తం చేశారు. రెండేళ్ల ప్రగతి, జాతీయస్థాయిలో వెలుగొందటం, తదితరాలను పరిశీలించిన ఎన్‌సిసి అధికారులు తమ విజ్ఞప్తిని పరిశీలించి విజయాలను సమీక్షించి మరో 36 కొత్త సీట్లు మంజూరు చేసి, గురువారం ఎంపిక పూర్తి చేశారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ్ శ్రీనివాస్ వెల్లడించారు. 34(ఎ) ఎన్‌సిసి అండర్ లో 185ఎ ఎన్‌సిసి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ లో గురువారం న ఎన్‌సిసి 2023 సంవత్సరం బ్యాచ్ యొక్క కొత్త ఎంపికలలో భాగంగా ఆర్మీ స్టాఫ్ సుబేధార్ మేజర్ పుష్పరాజ్ హవల్దార్. కష్ణతాపా ల ఆద్వర్యంలో నిర్వహించబడిన ఫిజికల్ మేసుర్మెంట్ టెస్ట్, భౌతిక పరీక్షలు, కలర్ బ్లైండ్ టెస్ట్ లలో ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్ధు లు ఎంతో ఆసక్తితో పాల్గొని ఆర్మీ స్టాఫ్ నిర్వహించిన సెలక్షన్ లో 36ఖాళీలుండగా 36 మంది సెలెక్ట్ అవ్వగా అందులో బాలికలు11 మంది, బాలురు 25 ఎంపిక కావడం గర్వంగా ఉందని ఎన్‌సిసి నిర్వాహకులు మీరావలి ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విద్యార్థులను అభినందించారు.

బుచ్చిలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

జిల్లాలో పరిశ్రమలు ఎక్కడ..?

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి లేక యువత వలస రాష్ట్రాలకు వలస పోతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్ అన్నారు. ఆయన గురువారం బుచ్చిరెడ్డిపాలెంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి సీతారాంపురం నుంచి నెల్లూరుకు వెళ్తున్న పాదయాత్ర దళంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలు విభజన జరిగాక ముందు నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా విశాఖ జిల్లాతో పోటీపడేదన్నారు. సాగులో రాష్ట్రంలో ముందు ఉండేదన్నారు. జిల్లాల వికేంద్రీకరణలో భాగంగా నెల్లూరు జిల్లా కుచించుకుపోయి పారిశ్రామిక ప్రాంతం మొత్తం పక్క జిల్లాకు పోయిందన్నారు. ఈ జిల్లాలో సీతారాంపురం నుంచి నెల్లూరు వరకు తాము పాదయాత్ర జరిగిన ప్రాంతాలు ఎక్కడ ఒక పరిశ్రమ కూడా లేదన్నారు. కోవూరు ప్రాంతంలోని సహకార చక్కర కర్మాగారం గత ప్రభుత్వ నిర్వాకంతో మూత పడిందన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఈ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తానని చేసిన వాగ్దానం నీటిమూటయిందన్నారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాలకు చూపించాల్సిన బాధ్యత ఉందన్నారు. జిల్లాలో సోమశిల ప్రాజెక్టు, పెన్నా డెల్టా ఉన్న రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందడంలేదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సోమశిల హై లెవెల్ కెనాల్, రాళ్ళపాడు ప్రాజెక్టు, సీతారాం సాగర్ ప్రాజెక్టు, గండిపాలెం ప్రాజెక్టు, పెద్దిరెడ్డి పల్లి, సర్వేపల్లి రిజర్వాయర్లను ఆధునీకీకరించాలన్నారు. కష్టపట్నం రామాయపట్నం పోర్టులు అనుసంధానం చేసి పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు 75శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. రామాయపట్నం పోర్ట్ కేంద్ర నిధులతో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకం పని దినాలు రెండు వందల రోజులకు పెంచి రోజుకు 600 వంద రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, మూలె వెంగయ్య, జిల్లా కమిటీసభ్యులు ఎం.పుల్లయ్య, లక్ష్మీపతి, ఎం. గురునాథం, జి.నాగేశ్వరరావు, నాయకులు గండవరపు శ్రీనివాసులు, చల్లకొలను మల్లికార్జున, అంకయ్య, పి.మల్లికార్జున, తంబి రమణయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

అల్లూరుకు చేరుకున్న పాదయాత్ర

మెట్ట ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి-అల్లూరు
అల్లూరు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గురువారం అల్లూరు పోలేరమ్మ పెట్రోల్ బంకు వద్దకు చేరుకుంది. సిపిఎం మండల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం రామాయపట్నం నుంచి నెల్లూరు వరకు పాదయాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రామాయపట్నం పోర్టు కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించాలని, సోమశిల హై లెవెల్ కెనాల్, రాళ్లపాడు ప్రాజెక్టు, సీతారాం సాగర్ ,గండిపాలెం ప్రాజెక్టులు, పెద్దిరెడ్డి పల్లి రిజర్వాయర్,సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునీకీకరణ పనులు చేపట్టాలన్నారు. మెట్ట ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని విమానాశ్రయం పనులను నిధులు కేటాయించాలని, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణం చేయాలని, ఉపాధి హామీ పథకం పని దినాలు 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని తెలిపారు. బిట్రగుంట రైల్వే లోకో షెడ్ ఆధునిక సౌకర్యాలతో పున: నిర్మాణం జరిగితే ప్రత్యక్షంగా పరోక్షంగా 3000 మందికి ఉపాధి కలుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు రెహనా బేగం, మండల కార్యదర్శి పాటి భాస్కర్, షేక్ రషీద్, చింతల వెంకయ్య, నేతకాని రమణయ్య, విజయలక్ష్మి, వాసా రఘురాం రెడ్డి, తలారి లక్ష్మణ్, లక్ష్మయ్య, మద్దాల చెన్నయ్య, చింతల ఏడుకొండలు, ఆటో కార్మికులు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

జలవనరుల శాఖ డిఇగా చంద్రమౌళి

ప్రజాశక్తి-ఉదయగిరి:ఆత్మకూరు ఇఇ వెంకటేశ్వర్లు చంద్రమౌళికి పూర్తి బాధ్యతలు గురువారం అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఎఇ స్థాయి నుంచి డిఇగా ఉద్యోగోన్నతి కల్పించి తనకు బాధ్యతలు అప్పగించినందుకు ఉన్నతాధికారులకు కతజ్ఞతలు తెలిపారు. వారు తన పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తు డివిజన్ పరిధిలోని సీతారాంపురం, ఉదయగిరి మండలాలలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా తోటి సిబ్బందిని అప్రమత్తం చేసి విధులు నిర్వహిస్తానన్నారు. ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న మట్టి మాఫియా పై కొరడా ఝుళిపిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆ శాఖ సిబ్బంది పలువురు ఆయకట్ట రైతులు ఆయనకు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, తన అనుచరులతో కలిసి సన్మానం చేశారు.

మాట్లాడుతున్న డిఇ చంద్రమౌళి

బాబుతో నేను కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి: పుల్లాయపల్లి పంచాయతీలో బాబుతో నేను కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. చెంచలబాబు యాదవ్ కరపత్రాలు పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని పుల్లాయపల్లి పంచాయతీలో ఆయన కరపత్రాలు పంపిణీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న. మాజీ కన్వీనర్ నరసింహ యాదవ్. జల్సా. ఏసుదాసు .వెంకటేశ్వర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మర్రిపాడు:స్థానిక ఎస్సి బాలుర హాస్టల్ లో మాదిగల విశ్వరూప పాదయాత్ర కరపత్రాలను ఎంఎసిపి జిల్లా ఇన్ఛార్జ్ పందిటి అంబేద్కర్ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మంద కష్ణ మాదిగ అక్టోబర్ 7 నుంచి నవంబర్7వరకు చేస్తున్న అలంపూర్ టు హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహా పాదయాత్రలో భాగంగా నవంబర్ లో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలోఎంఆర్పిఎస్ జిల్లా కోకన్వీనర్ తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, సోంపల్లి హాజరత్తయ్యమాదిగ, వడ్లపల్లి రమణమ్మ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.


వాల్పోస్టర్ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

చేజర్లలో

ఆత్మకూరులో

వరికుంటపాడులో

సీతారామపురంలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఓ వరమని ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని వెన్న వాడలో ప్రజలకోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సర్పంచ్ జగన్నాథం, లక్ష్మమ్మ ప్రారంభించారు. స్థానిక వైసీపీ నాయకులు జగన్నాథం ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్ష క్యాంపునకు హాజరైన ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఆరోగ్య సేవలను పరిశీలించి, అక్కడ అందించే పలు రకాల మందులు, టెస్ట్ ల గురించి వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన పోషకార స్టాల్ను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, వైస్ ఎంపీపీ కంభంశెట్టి ప్రమీల, సర్పంచ్ నరసింహులు, పరిశీలకులు ఓ.కష్ణారెడ్డి, ఎన్. ప్రసాద్, స్థానిక నాయకులు దాడి శ్రీనివాసులు నాయుడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కోటితీర్థంలో జగనన్న ఆరోగ్య సురక్ష.
జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రజలకు ఒక వరమని చేజర్ల ఎంపీపీ తుమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చేజర్ల మండలం, కోటి తీర్థం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చేజర్ల ఎంపీపీ తుమాటి విజయ భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడారు. క్రార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసులు నాయుడు,కొండా వెంకటేశ్వర్లు, గోతం వెంకటసుబ్బయ్య యాదవ్, ఎంపీడీఓ కరిముల్లా, పంచాయతీ సెక్రటరీ శివయ్య , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
దేశంలో ఎక్కడా లేనివిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యసేవలను ప్రజలందరికి చేరువచేసి ఆరోగ్య వంతమైన సమాజాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎంజీఆర్ మోమెరియల్ మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని అరుంధ తీయవాడ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అందచేస్తున్న వైద్యసేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకుని సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష క్యాంపులను పనితీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డిఒ కరుణకుమారి, మున్సిపల్ కమిషనర్ బి. నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, పార్టీ పట్టణ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఐవి రమణారెడ్డి రమణారెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, డాక్టర్ అస్మా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు
గ్రామీణ ప్రాంతాలలోని పేదలందరికీ సకాలంలో వైద్యం అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమంనూ ప్రభుత్వం నిర్వహిస్తుందని సర్పంచ్ పేర్నం పాటి పెద్దమౌలాలి, ఎఎంసి మాజీ డైరెక్టర్ దాసరి యర్ర ఓబయ్యా అన్నారు. మండలంలోని తోటల చెరువుపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా, వైద్యంకు పెద్ద పీఠ వేశారన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వరరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు జిలాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలిరూరల్
రూరల్ మండల పరిధిలోని తాళ్లపాలెం పంచాయతీలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తాళ్లపాలెం గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలు గురించి ఆరా తీశారు. ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఏవి కష్ణమోహన్, ఎపిఎం కాంతారావు, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పిటిసి జంపని రాఘవులు, రాష్ట్ర గౌడ్ సంఘం డైరెక్టర్ నాయుడు ప్రసాద్, మండల జేసీస్ కన్వీనర్ శ్రీనివాసులు, తాళ్లపాలెం సర్పంచ్ సురేష్, సూపర్వైజర్ విజయలక్ష్మి, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం
ప్రజల ఆరోగ్య సమస్యకు స్థానికంగానే పరిష్కారం చూపడమే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ధ్యేయమని జెడ్పిటిసి సభ్యుడు చెరుకుపల్లి రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పబ్బు లేటి పల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిం చడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పీహెచ్సీ వైద్యులు సిబ్బందితో వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు, సర్పంచ్ ఆదెయ్య, విద్యాధికారిని స్వప్న, వైసిపి నాయకుడు పోరుమామిళ్ల కాశయ్య పాల్గొన్నారు.

నేడు బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలి రూరల్
సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు పాదయాత్రలు నేడు నెల్లూరు నగరంలోకి చేరి నర్తకి సెంటర్ లో సాయంత్రం ఐదు గంటలకు జరుగు భారీ బహిరంగ సభతో ఈ పాదయాత్రలు ముగుస్తాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల రెండవ తేదీ గాంధీ జయంతి రోజున గుడ్లూరు మండలం చేవూరు లో ప్రారంభించిన పాదయాత్ర, సీతారాంపురం మండలం బసినేనిపల్లి , విరుపూరు నుండి ప్రారంభమైన పాదయాత్ర లు అనేక మండలాలు పలు గ్రామాలలో పాదయాత్రలు చేసి ప్రజలనుండి అనేక సమస్యలను తెలుసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరిస్తూ ఈ పాదయాత్ర లు కొనసాగాయని తెలిపారు. బహిరంగ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమాదేవి, జిల్లా నాయకులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభకు ప్రజలు, కార్మికులు, రైతులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

షెల్టర్ లేని దృశ్యం

బస్షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు..!

నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి-వరికుంటపాడు
జిల్లా కేంద్రానికి 120కిలో మీటర్ల దూరంలో ఉండే వరికుంటపాడు నుంచి వివిధ ప్రాంతాలకు వందలాది మంది ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు.వారంతా బస్ కోసం బస్టాండుకు చేరుకున్నప్పటికీ నిలువ నీడ లేకఅల్లాడు తున్నారు. తప్పని పరిస్థితిలో దుకాణాల ముందు బస్ కోసం నిలబడితే దుకాణదారులు చీదరించుకుంటున్నారు. మనసు చంపుకొని గత్యంతరం లేక దుకాణాల ముందే నిలబడి ప్రయాణాలు చేయాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది. మండలంలో 24పంచాయతీలు, 56గ్రామాలున్నాయి. ప్రయాణికులే మన సంస్థకు నిది వారిని గౌరవించడం మన విధి అంటూ ప్రభుత్వాలు ఆర్టీసీ అధికారులు ప్రగల్బాలు పలుకుతున్నారే కానీ క్షేత్రస్థాయిలో కనీస సౌకర్యమైన బస్ షెల్టర్ ఏర్పాటుకు చేయాలన్న అలోచన వారికీ కలగక పోవడం ప్రయాణికులపై ఏ పాటి గౌరవం ఉందో అర్థమవ్వోంది. స్థానికంగా ఇటు ఆర్టీసీ అధికారులు గానీ, అటు పంచాయతీ పాలకవర్గం గానీ , టోల్గేట్ రూపంలో నగదు వసూలు చేస్తూ ప్రయాణికులకు వసతి ఏర్పాటులకు అలసత్వం వహిస్తున్న జాతీయ రహదారి మెయింటినెన్స్ యాజమాన్యం కానీ ఆ దిశగా అడుగులు వేయాలన్న ఆలోచన వారికి కలుగకపోవడం వారి నిర్లక్ష్యానికి అర్థం పడుతోంది. ఇప్పటికైనా బస్టాండ్ కూడలిలోనీ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రయాణికులు వేచియుండు సము దాయాన్ని ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాలకు చెందిన ప్రయాణి కులు కోరుతున్నారు.

బస్టాండ్ సౌకర్యం కల్పించాలి
చల్లగాలి వెంకట మోహన్



స్వగ్రామం నుంచి మరొకచోటికి ప్రయాణం చేయాలని బస్ కోసం బస్టాండుకు వస్తే నిలబడేందుకు కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. మహిళల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కనీసం మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి
సంచిబొయిన మధు కృష్ణ

వరికుంటపాడులో సింగిల్ రోడ్డుగా ఉన్న సమయంలో బస్సు షెల్టర్ సౌకర్యం ఉంది. ఆ రోడ్డు కాస్త జాతీయ రహదారిగా విస్తరించింది. జాతీయ రహదారి ఏర్పాటు సమయంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణాలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

షెల్టర్ లేక అవస్థలు..
ఎస్.కె రజియా
సిఐటియు నాయకురాలు

వివిధ పనుల నిమిత్తం పలు గ్రామాల నుంచి వచ్చి తిరిగి స్వగ్రామాలకు చేరుకునే సమయంలో బస్టాండ్కు వస్తే బస్ కోసం నిలబడేందుకు ఎటువంటి వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎండా కాలంలోనే రోడ్డుపైనే బస్సు కోసం నిలబడాల్సిన పరిస్థితి దాపురించింది. అదేవిధంగా సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు రాత్రి సమయాలలో వస్తే జాతీయ రహదారిపై ఉన్నటువంటి సెంట్రల్ లైట్ కూడా వెలగడంలేదు. దుండగల నుంచి ప్రమాదాలు పొంచి ఉన్నాయని మహిళలు బిక్కుబిక్కుమంటున్నారు. మహిళల మెడలలోని సరుడులను చోరీకి గురవుతున్న సంఘటనలున్నాయి.

జాతీయస్థాయిలో గుర్తింపునకు కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి:మహిళలు చేపడుతున్న చెక్కనగిషి కేంద్రానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా తన వంతు కషి చేస్తానని ఇన్వెస్ట్ ఇండియా ఏజెన్సీ సీనియర్ కన్సల్టెంట్ ఆరాధన పేర్కొన్నారు. పట్టణంలో దిలావర్ బాయ్ వీధిలో నున్న చెక్కనగిషి కేంద్రం ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద ప్రాథమిక స్థాయిలో ఎంపిక కావడంతో గురువారం అధికారులతో కలిసి పరిశీలించామన్నారు.

సర్వాయపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి-కావలిరూరల్
మండల పరిధిలోని సర్వాయపాలెం గిరిజన కాలనీలో ఈరోజు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో సర్వాయిపాలెం గిరిజన కాలనీలోని గిరిజనులకు కావలి పట్టణ రామూర్తి పేట నివాసులు కేదారి నరసిహారావు - శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె కేదారి మానస సహారంతో అన్నదానం చేయడం జరిగింది. వాయు నందన ప్రెస్ ఏరియాలో నివాసం ఉంటున్న కె .సాయి సునీల్ పుట్టినరోజు సందర్భంగా వారి అక్కయ్యలు కె.సు నంద, సుష్మలు బాలకష్ణ నగర్ లోని గిరిజనులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు.

విజేతకు అభినందన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు బిఎస్పి కార్యాలయంలో పట్టణానికి చెందిన గిరిజన కుటుంబానికి చెందిన పి.సాయి కిరణ్ ఇటీవల కేరళ లో జరిగిన పెన్ కాక్ సిలాట్(మార్షల్ ఆర్ట్స్) లో బంగారం పథకం సాధించారు. సందర్భంగా సాయి కిరణ్ని బీఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు.

మానవత్వం చాటుకున్న వలంటీర్లు

ప్రజాశక్తి-కొడవలూరు
నార్తు రాజుపాలెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన రెండు కాళ్ల లేని వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్న స్వతహాగా శిబిరానికి రాలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక వలంటీర్ లు సతీష్, ప్రతాప్లు ఆ వ్యక్తిని చేతులపై మోసుకొని శిబిరానికి తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం మందులు అందజేశారు.

రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా 'కల్లూరి'

ప్రజాశక్తి-ఉదయగిరి: మేకపాటి రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా మేము సైతం అంటూ సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, చప్పిడి తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ శుక్రవారం నెల్లూరులో జరిగే ఉదయగిరి నియోజక వర్గ సమన్వయ సమావేశానికి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి వైసిపి నాయకులు ఉదయగిరి, సీతారాంపురం మండల వైసిపి నాయకులు బయలుదేరేమన్నారు. ఆయన గెలుపే ధ్యేయంగా నిరంతరం కషి చేస్తూ ఆయన సూచనలతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు.

పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: పొదలకూరు నుంచి ప్రారంభమైన సిపిఎం పాదయాత్ర వెంకటాచలం మీదుగా ముత్తు కూరు, తోటపల్లి గూడూరు, నుంచి సిపిఎం పాదయాత్ర నరుకూరు కు గురువారం చేరింది. ఈ పాదయాత్రకి సంఘీభావం తెలుపుతూ ఇందుకూరుపేట సిపిఎం, సిపిఐ నేతలు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో ఇందుకూరుపేట సిపిఎం మండల కార్యదర్శి కోటేశ్వరావు, రైతు సంఘం నాయకులు సిద్దవరపు ప్రభాకర్ రెడ్డి, ఇందుకూరుపేట శాఖ కార్యదర్శి కోనేటి వెంకయ్య, ఇందు కూరుపేట సిఐటియు మండల అధ్యక్షులు చాంద్ భాషా, తదితరులు పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.



శిబిరంలో నాయకులు

కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి-కోవూరు
ప్రజల్లో పేరున్న టీడీపీ అధినేత చంద్రబాబును, పార్టీని అణచి వేసేందుకే జగన్ కుట్ర పన్ని బాబును అరెస్ట్ చేయడాన్ని కోవూరు టీడీపీ ఇన్ఛార్జి పోలం రెడ్డి దినేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. మండల పరిధిలోని పోతి రెడ్డిపాలెం పంచాయతీ లో గురు వారం ప్రతి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దినేష్రెడ్డి మాట్లాడుతూ, కావాలని చంద్రబాబు పై బురద చల్లి రాష్ట్ర ప్రజలకు దూరం చేయాలనే కుట్ర జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, తిరుమూరు రవీంద్రారెడ్డి, ఎంపిటిసి యద్దలపూడి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కష్ణ ప్రసాద్, జీవి నాగరాజు, ఇంతా మల్లారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, కొల్ల మధు రెడ్డి, కొల్ల అది శేషారెడ్డి, గోపి, మున్నూరు మల్లికార్జున మాజీ కోఆప్షన్ జహంగీర్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిత్వవికాస శిక్షణ

ప్రజాశక్తి-కావలి:డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురు వారం ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం, పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస, సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమాన్ని ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణుడు వాల్మీకి గ్రూప్ డైరెక్టర్ చంద్రశేఖర వాల్మికి విద్యార్థులకు శిక్షణఅందించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి వి రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాపరంగా అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేశా మన్నారు.కార్యక్రమంలో కళాశాల పరిపాలనా ధికారి జి.రమేష్ బాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టానికి 18ఏళ్లు

ప్రజాశక్తి-కావలి:'పాలనా సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు" అని పోరాడిసాధించిన స.హ.చట్టా నికి నేటికి18 ఏళ్లు అని, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాల కొండా రెడ్డి పేర్కొన్నారు,కావలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సమాచార హక్కుచట్టంపై అయన అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషమ్మ, ఉపాధ్యాయులు సుకుమార్, మాలకొండయ్య, హరికష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

పాఠశాల హెచ్ఎంకు సంతాపం

ప్రజాశక్తి-కావలి:స్థానిక వెంగళరావు నగర్లో మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న పద్మ తులసి(59) అనారోగ్యంతో బెంగళూరులో గురు వారం తుదిశ్వాస విడిచారు.పాఠశాల ఆవర ణలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బి. శాంత కుమారి, బి.శర్వాణి, కె.ఎస్. అంజాద్ అలి, టి.కొండారెడ్డి, తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సచివాలయాన్ని సందర్శించిన శిరీష బృందం'

ప్రజాశక్తి-ఉదయగిరి:శకునాలపల్లి గ్రామపంచాయతీ సచివాలయని కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ బృందం శిరీష సందర్శించారు. గురువారం మండల పరిధిలోని శకునాలపల్లి సచివాలయంను సందర్శనకు వచ్చిన శిరీషను ఎంపీడీఓ డి ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా సిబ్బందితో పుష్పగుచ్చంతో సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ తో ఒప్పందం కుదుర్చుకొనడంతో రాష్ట్రంలోని పలు పంచాయతీలను అధ్యయనం చేసి ఐఎస్ఓ సర్టిఫికేషన్ ఇవ్వడానికి గ్రామపంచాయతీలోని పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పలుమార్లు ఆడిట్ నిర్వహించి సర్టిఫికేషన్ జారీ చేస్తామన్నారు. ఈ సర్టిఫికేట్ వ్యాలిడిటీ మూడు సంవత్సరాలు ఉంటుందన్నారు. తరువాత మళ్లీ రెన్యువల్ చేసుకోవాలన్నారు. పంచాయతీలోని పలు రకాల అంశాలను చెక్ లిస్ట్లోని వాటితో సరిపోల్చి ఇతర అంశాలను మెరుగుపరచుకోవాలని ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి కరిముల్లాకు సూచించారు. కార్యక్రమంలో ఇఓపిఆర్డి మల్లికార్జున, ఇంజినీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

సంఘమిత్రకు జాతీయ ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి-కొడవలూరు:మండల సంఘమిత్ర (ఎస్ హెచ్ జి సమాఖ్య) కు జాతీయస్థాయిలో ఉత్తమ సంఘమిత్ర పురస్కారం దక్కింది. హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివద్ధి కేంద్రంలో గురువారం జరిగిన జాతీయ సమ్మేళనలో ఈ పురస్కారాన్ని ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ చేతుల మీదుగా ఏపీఎం ఎస్ రుక్మిణి అందుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని 19 రాష్ట్రాలు పాల్గొన్న ఈ సదస్సులో కొడవలూరు సంఘమిత్రకు ఉత్తమ పురస్కారం దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.A.No.175/2023
E.P.No.12/2021
O.S.No. 219/2017
అర్రెబోయిన వెంకటేశ్వర్లు -పిటీషనరు/క్లయిమ్ పిటిషనరు
వర్సెస్
1.జాజుల మాల్యాద్రి - 1st రెస్పాండెంట్/JDR
2.గుండవరపు శ్రీనివాసరావు -2nd రెస్పాండెంట్/DHR
నోటీసు
టు,
జాజుల మాల్యాద్రి, తండ్రి మాలకొండయ్య, కనిగిరి రోడ్, కందుకూరు టౌన్ మరియు మునిసిపాలిటీ, ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
పై E.A. నెంబరులోని పిటీషనరు క్లెయిమ్ పిటిషన్ పరిహార నిమిత్తం నీ మీద మరియు ఇంకొకరి మీద దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా కానీ, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కానీ పిటీషన్ ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే 13-10-2023** దిన వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలంగా తెలుపుకొనవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదియందు మీరు హాజరు కానియెడల మీ పరోక్షమందు పై పిటిషను తీర్మానించెదరు.
వాయిదా : 13-10-2023
పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు
టి. గోపాలకృష్ణమూర్తి
పిటిషనరు తరపు లాయరు

డాక్యుమెంటు పోయినది
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు పట్టణం, కందుకూరు నివాసి **వురిమి వెంకటేశ్వర్లు,** తండ్రి **జాలయ్య**కు చెందిన **5315/2011** నెంబరు గల ఇంటి ఒరిజినల్ డాక్యుమెంటు కందుకూరులో ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు
వురిమి వెంకటేశ్వర్లు, తండ్రి **జాలయ్య,**
అజ్మల్ నర్సింగ్ హోమ్ దగ్గర, అందెలవారివీధి,
కందుకూరు పట్టణం, సెల్: **90301 36146.**